

ప్రజాజ్యోతి
ఖమ్మం
మంగళవారం 12-3-2024 పేజీలు : 6

### సీఎం సభలో పాల్గొన్న

# పగడాల మంజుల



**కారేపల్లి,మార్చి 11, ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వచ్చారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లికి చెందిన టిపిసిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల భద్రాచలం వెళ్లి,అక్కడ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి,పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు ,అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆమె పాల్గొన్నారు.

### బావుల్లో నీళ్లు లేక ఎండిపోతున్న

# వరి పొలాలు

**తిరుమలాయపాలెం తాసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన న్యూడెమోక్రసీ నేతలు**



**తిరుమలాయపాలెం, మార్చి 11, ప్రజాజ్యోతి :** వ్యవసాయ బావులు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్నాయని సాగర్ జలాల ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపి నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో అన్ని చెరువులను నింపాలని, అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు తాగు నీరు అందించాలని

మిగతా 4లో...

### ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను

# పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి మార్చి, 11 ప్రజా జ్యోతి

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అర్జీ దారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన ఎస్డి యాకూబ్ తనకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 131 మరియు 132 మింలే కాలి ప్లాట్ నెంబరు 474 విస్తీర్ణం 125 గజములు తన స్వాధీనంలో కలదని, అట్టి స్థలంలో కరకట్ట నిర్మాణమునకు గాను నా యొక్క ప్లాట్ ను ప్రభుత్వం స్వాధీనం

మిగతా 4లో...

# కల్లూరు గ్రామసభ

### పలు సమస్యలు తెలిపిన ఎంపీటీసీ కొండూరి కిరణ్ కుమార్

కల్లూరు మార్చి 11(ప్రజా జ్యోతి):మేజర్ గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఎంపీడీవో అధ్యక్షతన గ్రామసభ జరిగింది.ఈ సభలో ఎంపీటీసీ కొండూరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ కల్లూరులోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు.డ్రైనేజీ వాటర్ సాగర్ కాలువలో కలిసేలా చేసారని, దానిని దారి మళ్లించి కాలువలో కలవకుండా ఏర్పాట్లు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.మధిర రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించినప్పటికీ అక్కడ డంపింగ్ వేస్తున్నారని, అలా చేయకుండా ఒక మనిషి ని కాపలా పెట్టాలని కోరారు.అక్కడ దళితుల సమాధులను అవమానించే పనులు చేస్తున్నారని అటువంటి వారి నుండి కాపాడటానికి కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ లు,సీసీ రోడ్లు పనులు కోసాగించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.గృహ జ్యోతి లో జీరో కరెంట్ బిల్ ను పొందే అన్ని అర్హతలు వున్నప్పటికీ కంప్యూటర్ లో ఎంటరింగ్ సరిగా లేనందున ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారు,వాటిని సరిచేయాలని కోరారు.గ్యాస్ సబ్సిడీ పై ప్రజలకు వివరించాలని తెలిపారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఈవో కృష్ణారావు, ఏఎన్ఎంలు అంగన్వాడీలు ఆశాలు పాల్గొన్నారు.



